RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in




సంపుటి -13 సంచిక - 452 | 20 గురువారం ఆగస్టు 2026 | ఎడిటర్: బట్టు లక్ష్మీ నారాయణ | పేజీలు - 6 వెల రూ 5 /--

### తెలంగాణలో బీజేపీ

## అధికారంలోకి వస్తుంది



తెలంగాణలో భవిష్యత్తులో జరిగేఅసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం తమ పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని, అధికారంలోకి రాగానే జర్నలిస్టుల స వ స్య ల న్నిం టి నీ పరిష్కరిస్తామనిఆయన కీలక హామీనిచ్చారు. రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్లు కట్టించి ఇచ్చే పూర్తి బాధ్యతను బీజేపీ ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. జర్నలిస్టులకు మెరుగైన వైద్యం అందించేందుకు ఆరోగ్య భద్రతా కార్డులతో పాటు, వారి వృత్తిరీత్యా ఉద్యోగ భద్రత కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామని పేర్కొన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మినహా ఇతర ప్రాంతాల్లో పేదలకు డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పథకం సక్రమంగా అమలు కావడం లేదని ఈ సందర్భంగా ఆయన విమర్శించారు.

# వచ్చే ఎన్నికల్లో 117 సీట్లు మావే

### : రేవంత్‌రెడ్డి



తెలంగాణలోని గీత కార్మికులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతీ గీత కార్మికుడికి పింఛను అందిస్తామని హామీ ఇచ్చారు. మంగళవారం హైదరాబాద్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం జరిగిన సభలో ఆయన ఈ ప్రకటన చేశారు.

గీత కార్మికుల జీవనోపాధిని కాపాడటం తమ ప్రభుత్వ బాధ్యత అని సీఎం స్పష్టం చేశారు. వారి ఉపాధిని పెంచేందుకు ప్రభుత్వ భూములు, కాలువ గట్ల వెంబడి ఈత, తాటి చెట్లను విరివిగా పెంచుతామని తెలిపారు. ప్రమాదవశాత్తు మరణించిన గీత కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం ఇప్పటికే రూ. 5 లక్షల పరిహారం అందిస్తోందని గుర్తుచేశారు.ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ప్రభుత్వం గేదెలు, గొర్రెల పెంపకం వంటి కులవృత్తులను ప్రోత్సహించినట్టే చేసి, వారి పిల్లల చదువులను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. తమ ఇందిరమ్మ పాలనలో బహుజనుల పిల్లలు చదువుకుని డాక్టర్లు, లాయర్లు, ఐఏఎస్ అధికారులు కావాలని ప్రోత్సహిస్తున్నామని, ఇదే నిజమైన సామాజిక న్యాయమని పేర్కొన్నారు. కేసీఆర్ చేసింది కుటుంబ న్యాయం అయితే, తాను చేస్తోంది సామాజిక న్యాయం అని వ్యాఖ్యానించారు.బీఆర్ఎస్ నేత హరీశ్ రావుపై సీఎం రేవంత్ సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్రానికి కరవు రావాలని, రైతులు నష్టపోవాలని హరీశ్ రావు కర్ణాటక, తమిళనాడు వెళ్లి క్షుద్ర పూజలు చేస్తున్నారని విమర్శించారు. “క్షుద్ర పూజలు చేసే వారిని చెట్లకు కట్టేసి కొట్టాలి“ అని ఆయన తీవ్రంగా వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ 117 సీట్లు గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేస్తూ, గౌడ కులస్తులు తమకు పూర్తి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# ఇరాన్‌కు సాయం చేస్తే భారీ మూల్యం..

### - దేశాలకు ట్రంప్ తీవ్ర హెచ్చరిక!

ఇరాన్‌కు ఏ రూపంలోనైనా సాయం లేదా ‘లైఫ్‌లైన్’ అందించే దేశాలు తీవ్రమైన ఆర్థిక పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఇరాన్‌పై “చరిత్రలో ఏ దేశంపైనా చేపట్టని అత్యంత కఠినమైన ఆర్థిక చర్యలు“ తీసుకోబోతున్నట్లు ప్రకటించారు. దీనిని “ఎకనామిక్ డి-డే“గా, తీవ్ర స్థాయిలో సాగనున్న ఆర్థిక యుద్ధంగా ఆయన అభివర్ణించారు.బుధవారం తన ట్రూత్ సోషల్ ఖాతాలో పోస్ట్ చేసిన ఒక ప్రకటనలో ట్రంప్ ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. “ఏ దేశమైనా తమ ఆర్థిక సంస్థలు, వ్యాపారాలు, విమానాశ్రయాలు లేదా ప్రభుత్వ ఏజెన్సీలను ఇరాన్‌కు సహాయపడటానికి అనుమతిస్తే, ఆ దేశం కూడా కఠినమైన ఆర్థిక శిక్షలను ఎదుర్కొంటుంది“ అని ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్‌కు లబ్ధి చేకూర్చే ఆయిల్ స్మగ్లింగ్, స్వాప్ లైన్లు, నగదు బదిలీలు, ఎక్స్ఛేంజ్ హౌస్‌లు, షిప్ రిజిస్ట్రీలు, బినామీ కంపెనీల కార్యకలాపాలు తక్షణమే ఆగిపోవాలని ఆయన డిమాండ్ చేశారు. “ఇవన్నీ వెంటనే ఆగాలి. మీరెవరో మీకు తెలుసు“ అంటూ పరోక్షంగా కొన్ని దేశాలను హెచ్చరించారు.ఇరాన్ నావికాదళం, వాయుసేన ఇప్పటికే ధ్వంసమయ్యాయని, దాని సైనిక కర్మాగారాలు శిథిలాలయ్యాయని, కరెన్సీ విలువలేనిదిగా మారిందని ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్ ప్రభుత్వం పతనం అంచున ఉందని వ్యాఖ్యానిస్తూ, ఆ దేశాన్ని ఏకాకి చేసేందుకు మిత్రదేశాలన్నీ కలిసి రావాలని పిలుపునిచ్చారు. “ఇరాన్‌కు ఎట్టి పరిస్థితుల్లోనూ అణ్వస్త్రం దక్కనివ్వబోం“ అని ఆయన మరోసారి తేల్చిచెప్పారు.2026 ఫిబ్రవరి చివర్లో ఇరాన్‌తో ప్రారంభమైన ఘర్షణ నేపథ్యంలో ఈ హెచ్చరికలు వెలువడ్డాయి. ఇప్పటికే అమెరికా “ఆపరేషన్ ఎకనామిక్ ఫ్యూరీ“ పేరిట ఆంక్షలు, నౌకా దిగ్బంధనం అమలు చేస్తోంది. ఇటీవలే 60 రోజుల



కాల్పుల విరమణ ఒప్పందం విఫలమైన నేపథ్యంలో, ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన చర్చలు నిలిచిపోయాయి. దాదాపు ఆరు నెలలుగా కొనసాగుతున్న ఈ ఉద్రిక్తతల నడుమ ట్రంప్ తాజా ప్రకటన ప్రపంచవ్యాప్తంగా కలకలం రేపుతోంది. అయితే, ఆయన తన ప్రకటనలో ఏ దేశాలను ఉద్దేశించి మాట్లాడారో, ఎలాంటి చర్యలు తీసుకుంటారో స్పష్టంగా వెల్లడించలేదు.

### కోకాపేటలోని నివాసంలో

## హరీశ్ రావు హౌస్ అరెస్ట్



మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావును పోలీసులు కోకాపేట్‌లోని ఆయన నివాసంలో హౌస్ అరెస్ట్ చేశారు. హైదరాబాద్ సనత్‌నగర్‌లోని టిమ్స్ (TIMS) ఆస్పత్రిని సందర్శించేందుకు హరీశ్ రావు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో, అక్కడ ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా పోలీసులు ముందస్తు జాగ్రత్త చర్యగా ఆయన ఇంటి నుంచి బయటకు రాకుండా గృహ నిర్బంధం చేశారు.ఈ పర్యటన పిలుపు నేపథ్యంతో తెల్లవారుజాము నుంచే కోకాపేట్‌లోని ఆయన నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. హరీశ్ రావు ఇల్లు విడిచి బయటకు రాకుండా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతంలో వాతావరణం వేడెక్కింది. ఈ ఆకస్మిక పరిణామం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారగా... హరీశ్ రావు హౌస్ అరెస్ట్ వార్త తెలుసుకున్న బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఎన్నికలకు సిద్ధంకండి..

### గెలుపే లక్ష్యంగా పని చేయండి: జగన్



కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వైసీపీ శ్రేణులు ఐక్యంగా పని చేయాలని ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ పిలుపునిచ్చారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో రాజమండ్రి రూరల్ నియోజకవర్గ నాయకులు, స్థానిక సంస్థల మాజీ ప్రజాప్రతినిధులతో ఆయన కీలక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణతో పాటు పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ, రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా దిగజారాయని విమర్శించారు. ప్రభుత్వంపై ప్రజల్లో వస్తున్న తీవ్ర వ్యతిరేకతను కప్పిపుచ్చేందుకు, దృష్టి మళ్లించేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. స్థానిక ఎన్నికలలో ప్రజల ఆమోదాన్ని అడ్డుకోవడానికి అధికార యంత్రాంగాన్ని, పోలీసులను ప్రయోగించే అవకాశం ఉందని, అన్నింటినీ ఎదుర్కొని పోరాటానికి సిద్ధం కావాలని నాయకులకు సూచించారు. వైసీపీకి ఉన్న ప్రజాదరణతో రాబోయే ఎన్నికల్లో విజయం మనదేనని ధీమా వ్యక్తం చేశారు. మరో ఏడాదిలో తన పాదయాత్ర ప్రారంభమవుతుందని చెప్పారు.

## ఆసుపత్రిలో సీనియర్ నటి షావుకారు జానకి



ప్రముఖ సీనియర్ నటి, పద్మశ్రీ పురస్కార గ్రహీత షావుకారు జానకి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం ఆమె చెన్నైలోని కావేరి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వారం రోజుల క్రితమే ఆమె ఆసుపత్రిలో చేరగా, బుధవారం రాత్రి ఆమె ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా మారినట్టు తమిళ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.94 ఏళ్ల షావుకారు జానకి గత కొంతకాలంగా శ్వాసకోశ, వృద్ధాప్య సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో వారం రోజుల క్రితం కుటుంబసభ్యులు ఆమెను చెన్నైలోని కావేరి ఆస్పత్రిలో చేర్పించారు. అయితే, నిన్న రాత్రి నుంచి ఆమె ఆరోగ్యం మరింత క్షీణించినట్లు తెలుస్తోంది. ఈ వార్త తెలియడంతో సినీ ప్రముఖులు, అభిమానులు ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.1931 డిసెంబర్ 12న జన్మించిన జానకి, 1950లో విడుదలైన ‘షావుకారు‘ చిత్రంతో కథానాయికగా పరిచయమయ్యారు. ఎన్.టి.రామారావు కథానాయకుడిగా నటించిన తొలి చిత్రాల్లో ఒకటైన ఈ సినిమా భారీ విజయం సాధించడంతో, ఆమె పేరు ముందు ‘షావుకారు‘ స్థిరపడిపోయింది. తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో 400కు పైగా చిత్రాల్లో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. సినీ రంగానికి ఆమె చేసిన సేవలకు గాను 2022లో భారత ప్రభుత్వం ఆమెను పద్మశ్రీతో సత్కరించింది.

## విద్యా వ్యవస్థ నిర్వీర్యం

### - విద్యార్థులు ప్రిన్సిపాల్‌నే హత్య చేయడం దుర్మార్గం

### - గంజాయిని నియంత్రించాలి

### - సీఎం రేవంత్‌కు ఆర్ఎస్పీ లేఖ



: రాష్ట్రంలో విద్యా వ్యవస్థ నిర్వీర్యం అయ్యిందని, శాంతిభద్రతల పరిస్థితి దారుణంగా తయారైందని, ఇందుకు ప్రభుత్వ నిర్లక్ష్యమే ప్రధాన కారణమని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లిలోని ఓ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు వ్యసనాలకు బానిసలై ప్రిన్సిపాల్‌నే హత్యచేసే స్థాయికి దిగజారడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మేరకు బుధవారం సీఎం రేవంత్‌కు బహిరంగ లేఖ రాశారు. ప్రిన్సిపాల్ రూపారెడ్డిని హత్య చేయడమే కాకుండా, ఆమె వద్ద ఉన్న డబ్బు దోచుకెళ్లడం, ఆపై ఏమీ తెలియనట్టు మృతదేహం వద్దకు రావడం విస్తుగొలిపిందని పేర్కొన్నారు.విద్యా, హోంశాఖను ముఖ్యమంత్రి తన వద్దే ఉంచుకున్నప్పటికీ రాష్ట్రంలోని పరిస్థితుల్లో ఎలాంటి మార్పులేదని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లో కాకుండా పాఠశాలల్లో సమీక్షలు నిర్వహించాలని సూచించారు. గంజాయి పాఠశాలల్లోకి రాకుండా నియంత్రించాలని, 22ఏ కింద భూములను నిషేధించడం కాకుండా యువతను నాశనం చేస్తున్న మాదకద్రవ్యాలపై నిషేధం విధించాలని డిమాండ్ చేశారు.

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER · తెలుగు దిన పత్రిక · hyderabadestate.co.in
20 గురువారం ఆగస్టు 2026

# శ్రీ శ్రీ శ్రీ కోటమైసమ్మ తల్లి విగ్రహ పునఃప్రతిష్ఠాపన లో పాల్గొన్న అందెల శ్రీరాములు యాదవ్

హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి ఆగస్టు 19
మహేశ్వరం శ్రీ శ్రీ శ్రీ కోటమైసమ్మ తల్లి విగ్రహ పునఃప్రతిష్ఠాపన కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందేలా శ్రీరాములు , ఎల్మెటి దేవేందర్ రెడ్డి తో కలిసి పాల్గొని, అమ్మవారి ఆశీస్సులు పొందడం జరిగింది.కోటమైసమ్మ తల్లి కృపాకటాక్షాలతో మహేశ్వరం నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో మహేశ్వరం సర్పంచ్ మునగపటి నవీన్ , మాజీ సర్పంచ్ కర్రోళ్ల చంద్రయ్య గ మాజీ ఎంపీటీసీ పోతర్ల సుదర్శన్ యాదవ్ శ్రవణ్, గోల్కొండ రఘువీర్, పాపిరెడ్డి, నారాయణ, శ్రీను, మురళి తదితరులు పాల్గొన్నారు.
తుమ్మటి అండాలు కృష్ణ యాదవ్
సర్పంచ్, తుమ్మలూర్ గ్రామ పంచాయతీ



# భక్తిశ్రద్ధల నడుమ సీతారామాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 19:-
ఇబ్రహీంపట్నం: చర్లపటేల్‌గూడ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా జరిగింది. మూడు రోజులుగా నిర్వహించిన ప్రత్యేక పూజలు, హోమాలు, వేద పారాయణాలతో గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల మధ్య స్వామివారి విగ్రహాలను ఆలయంలో ప్రతిష్ఠించారు. కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు, గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మంచిరెడ్డి కిషన్ రెడ్డి వేద పండితుల ఆశీర్వాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామాంజనేయ స్వామివారి కృప ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని



ఆకాంక్షించారు. ప్రతి కుటుంబం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రజల జీవితాల్లో సంతోషం వెల్లివిరియాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. రైతులకు అనుకూలమైన వాతావరణం ఏర్పడి సమృద్ధిగా వర్షాలు కురవాలని, పంటలు పుష్కలంగా పండాలని కోరుకున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆలయాలు భక్తికి కేంద్రాలుగా నిలవడంతో పాటు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర



పోషిస్తాయని అన్నారు. ఆలయ నిర్మాణం, ప్రతిష్ఠ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గ్రామస్తులు, నిర్వాహకులను అభినందించారు.విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. గ్రామ పెద్దలు, భక్తులు, మహిళలు, యువత తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణకు పకడ్బందీ కార్యాచరణ

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 19:-
రంగారెడ్డి: ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో తదుపరి దశను సమర్థవంతంగా పూర్తి చేసేందుకు పకడ్బందీ కార్యాచరణ రూపొందించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఓటర్ల జాబితా పరిశీలన, మ్యాపింగ్, నాన్-మ్యాపింగ్, అనామలీస్, క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారంపై సమీక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ కేటగిరీల్లో భారీగా కేసులు ఉన్నందున ప్రాధాన్యతా క్రమంలో చర్యలు చేపట్టాలని సూచించారు. తదుపరి దశలో సుమారు 93 లక్షల కేసులు పరిష్కరించాల్సి ఉండగా, ఇందులో సుమారు 32 లక్షలు నో మ్యాపింగ్, 60 లక్షలు అనామలీస్ కేటగిరీకి సంబంధించినవని అధికారులు తెలిపారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో అధికంగా ఉన్న అనామలీస్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఈఓ సూచించారు. నోటీసుల జారీ, క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ, క్షేత్రస్థాయి




పరిశీలన, వెరిఫికేషన్, తుది పరిష్కారం వరకు ప్రతి దశను ముందస్తు ప్రణాళికతో నిర్వహించాలని ఆదేశించారు, అదనపు జు=ాలు, ఇతర సిబ్బంది సమన్వయంతో పనిచేసి నిర్ణీత గడువులోగా కేసులను పరిష్కరించాలన్నారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో మ్యాపింగ్, నాన్-మ్యాపింగ్ కేసులపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో సుమారు 5.60 లక్షల నాన్-మ్యాపింగ్, 6.70 లక్షల మ్యాపింగ్/నాన్-మ్యాపింగ్, 2.73 లక్షల సేవింగ్స్/నాన్-మ్యాపింగ్ కేసులు ఉన్నాయని




వెల్లడించారు. ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో కేసులను గుర్తించి నోటీసులు జారీ చేసి, క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం వెరిఫికేషన్ పూర్తి చేస్తామని చెప్పారు. మహేశ్వరం, ఇబ్రహీంపట్నం తదితర నియోజకవర్గాల్లో అధికంగా ఉన్న కేసులను ముందుగా పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి శారదాదేవి, ఎన్నికల విభాగం అధికారి రవీంద్ర గుప్తా, జు=ాలు, ాజు=ాలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డుకు అడ్డుగా అక్రమ నిర్మాణాలు.. తొలగించిన అధికారులు

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 19:-
ఆదిభట్ల: మంగళపల్లి పరిసర ప్రాంతంలో రహదారి ఆక్రమణలపై మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. ప్రధాన రహదారికి ఇరువైపులా ఏర్పాటు చేసిన తాత్కాలిక షెడ్లు, డబ్బాలు, ఇతర నిర్మాణాలు వాహనాల రాకపోకలకు ఆటంకంగా మారడంతో వాటిని తొలగించారు. రహదారి అంచులను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడం వల్ల తరచూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.
ఈ నేపథ్యంలో మున్సిపల్ సిబ్బంది పోలీసుల సహకారంతో ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. నిర్మాణాలను తొలగించే సమయంలో కొంతమంది నుంచి అభ్యంతరాలు వ్యక్తమైనప్పటికీ అధికారులు చర్యలను కొనసాగించారు. రహదారి పరిధిలోకి వచ్చిన షెడ్లు, డబ్బాలు, ఇతర అక్రమ నిర్మాణాలను పూర్తిగా తొలగించి రహదారిని అందుబాటులోకి తీసుకొచ్చారు. రోడ్లను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే ప్రజలకు, వాహనదారులకు తీవ్ర



ఇబ్బందులు ఎదురవుతాయని అధికారులు పేర్కొన్నారు. రహదారులపై ఆక్రమణలకు తావులేకుండా క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. వాహనదారులు, పాదచారుల సౌకర్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని ఆక్రమణల తొలగింపును చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.

# మల్లయ్య కుటుంబానికి బాలకిషోర్‌రెడ్డి పరామర్శ

## మృతుడి కుటుంబానికి అండగా.. రూ.5 వేల ఆర్థిక సాయం

గీసుకొండ, ఆగస్టు 19 హైదరాబాద్ ఎస్టేట్:
కీర్తి మల్లయ్య మృతి విషయం తెలుసుకున్న అల్లం బాలకిషోర్‌రెడ్డి ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తొలుత ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆయన, అనంతరం అల్లం మర్రెడ్డి ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ, కష్టకాలంలో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మల్లయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రావణ్, గాడుదుల బొంద్యాలు, తుప్పరి వికాస్, మాదాసి రాంబాబు, ఎంబాడి శివశంకర్, గాడుదుల పెద్ద బొంద్యాలు, గోదాసి స్వామి, తోట



సమ్మయ్య, తోట రాజు, కీర్తి రాము తదితరులు పాల్గొన్నారు.

# స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం

ప్రధాని నరేంద్ర మోదీ గారి సుపరిపాలనలో భాగంగా "పీఎం గరీబ్ కల్యాణ్ యోజన" ద్వారా 81 కోట్లకు పైగా పేద ప్రజలకు ఉచిత రేషన్ అందిస్తున్న నేపథ్యంలో,ప్రతి రేషన్ షాపులలో మరియు గ్రామాల అభివృద్ధికి గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులు కేంద్ర ప్రభుత్వ ఇస్తున్నందున ప్రధాని నరేంద్ర మోదీ గారి చిత్రపటాలను ఏర్పాటు చేయాలని మరియు మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యలపై =ఙా గారికి వినతి పత్రం సమర్పించిన బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు,కాంటెస్టెడ్ ఎమ్మెల్యే,మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ పెరుమాండ్ల వెంకటేశ్వర్లు (వెంకన్న)గారు



# ప్రజాసేవలో పోలీసుల అంకితభావానికి జర్నలిస్టుల ప్రశంస

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 19:-
ఇబ్రహీంపట్నం: విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ పోలీసు శాఖకు, ప్రజలకు విశిష్ట సేవలు అందించిన ఇబ్రహీంపట్నం ఏసీపీ రాజు, ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డికి జర్నలిస్టులు ఘనంగా సన్మానం చేశారు. ఉత్తమ సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం నుంచి



పతకాలు అందుకున్న సందర్భంగా ఇబ్రహీంపట్నం ుఖఔజీ-ు143 సీనియర్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ జర్నలిస్టులు సూరమని సత్యనారాయణ, చండిశ్వర్, మహేందర్ తదితరులు పోలీసు అధికారులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. విధి పట్ల నిబద్ధతతో పనిచేసి ఉత్తమ సేవలకు పతకాలు అందుకోవడం ఇబ్రహీంపట్నం పోలీసు శాఖకు గర్వకారణమని అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించాలని, పోలీసుప్రజల మధ్య సత్సంబంధాలను మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా సేవలను మరింత విస్తరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఇబ్రహీంపట్నం జర్నలిస్టులు పాల్గొని పోలీసు అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు.

# వ్యసనాలకు దూరంగా.. క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలు సాధించాలి

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 19:-
ఇబ్రహీంపట్నం: విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని బీఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు సూచించారు. ఇబ్రహీంపట్నం మండలంలోని దండుమైలారం, రాయపోల్ గ్రామాల్లోని ఉన్నత పాఠశాలల్లో బూడిద రామ్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్మించిన సభా





వేదికలను ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రాంగణాల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థి దశలోనే మంచి అలవాట్లను అలవర్చుకుని భవిష్యత్తుకు పటిష్టమైన పునాది వేసుకోవాలని సూచించారు. చదువుతో పాటు క్రమశిక్షణ, సమాజం పట్ల బాధ్యత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. యువత చెడు వ్యసనాలకు ఆకర్షితులు కాకుండా తమ లక్ష్యాలపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. పాఠశాలలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ఫౌండేషన్ తరఫున సహకారం అందించడం అభినందనీయమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. కార్యక్రమంలో బూడిద అక్షయ రెడ్డి, మాజీ సర్పంచ్ చిలుకల యాదగిరి, ఉప సర్పంచ్ బూడిద నర్సింహారెడ్డి, మడుపు గోపాల్, మంగ ఐలేష్, చెరుకూరి రవీందర్, గుండ్ల రాజిరెడ్డి, గోదాల శేఖర్‌రెడ్డి, వార్డు సభ్యులు శంకర్, సంజీవ, సుధాకర్ గౌడ్, ఓరుగంటి రాములు గౌడ్, నర్సింగ్‌రావు, బాలరాజ్, సురేందర్, వట్టిపల్లి రాంరెడ్డి, గుడ్డేటి శేఖర్ యాదవ్, శ్రావణ్, రాజు, బాషా, సుమన్, నరేష్, బీరప్ప, మహేష్, జగదీష్, స్వామి తదితరులు పాల్గొన్నారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# N N R ఫౌండేషన్ ఆధ్వర్యంలో బడి పిల్లలకు స్కూల్ బ్యాగులు పంపిణీ

హైదరాబాద్ ఎస్టేట్ యాచారం మండలం ప్రతినిధి రామాచారి ఆగస్టు 19
రంగారెడ్డి జిల్లా యాచారం మండలం ధర్మన్నగూడ గ్రామంలో ఎన్ ఎన్ ఆర్ ఫౌండేషన్ పేరుతో నాయిని నవీన్ రెడ్డి వారి సతీమణితో కలిసి పాఠశాలను సందర్శించి



విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ చేయడం జరిగింది. విద్యార్థులకు రాబోయే రోజుల్లో కూడా విద్యకు సంబంధించిన పుస్తకాలను ఆట వస్తువులను పంపిణీ చేశారు విద్యార్థినీ విద్యార్థులను ఎల్లప్పుడూ వాళ్ల వెన్నంటే ఉండి ప్రోత్సహిస్తామని ప్రధానోపాధ్యాయిని ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ నాగరాజు పండుగ బాల్రాజ్ గ్రామ సెక్రెటరీ సమక్షంలో పంపిణీ చేయడం జరిగింది

RNI No Tel / 2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
20 గురువారం ఆగస్టు 2026



# మారాలి యువత మంచికోసం

మారాలి యువత మంచికోసం
నిర్మించాలి యువత మంచి సమాజం
విడనాడాలి యువత చెడు బుద్ధిని
ఎంచుకోవాలి యువత సన్మార్గము

"మారాలి..."
చరణం 1:

గంజాయి అలవాటుతో మతి తప్పిపోతున్నావు
కన్నవారి ఆశలన్నీ కనుమరుగు చేస్తున్నావు
డ్రగ్స్‌ను ఆశ్రయిస్తూ బంధాలను తెంచుకుంటూ
బాధ్యతను మరచిపోయి చెడును వెతుకుతున్నావు

"మారాలి..."

చరణం 2:

మహమ్మారి మత్తులో తాత్కాలిక మోజులో
కన్నవారి ప్రాణాలనే కృంగదీస్తున్నావు
బంగారు భవితకు మత్తును తగలేసుకొని
ఏకాగ్రత కోల్పోయి లక్ష్యాలను మరచినావు

"మారాలి..."

చరణం 3:

ఎందరికో దారి చూపే భవిష్యత్తు పునాదివి
దేశాన్ని చీకటి చేయొద్దు ఓ యువతా
"మత్తును మట్టుపెట్టే రోజులు తేవాలి".
దేశానికి ఆదర్శ వెలుగులై నిలవాలి

"మారాలి... మారాలి..."



రచన
మ్యాదరి సునీల్
గ్లోబల్ ఐకాన్ అవార్డ్ విన్నర్

# తహసిల్దార్ కార్యాలయం మద్దిరాల లోనే నిర్మించాలి



హైదరాబాద్ ఎస్టేట్ మద్దిరాల (ప్రతినిధి) మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని మద్దిరాల గ్రామ రెవిన్యూ పరిధిలోనే నిర్మించాలని అఖిలపక్ష నాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించడం జరిగింది. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ మద్దిరాల గ్రామంలో ప్రభుత్వ భూమి ఉన్నప్పటికీ అధికారులు ప్రైవేటు వ్యక్తుల భూమిపై ఆసక్తి చూపడం ఆశ్చర్యంగా ఉందని మద్దిరాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న ప్రభుత్వ భూమిలో ప్రభుత్వ ఆఫీసులన్నీ ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ లో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరడం జరిగిందని వారన్నారు. మండల కేంద్రానికి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రైవేటు వెంచర్ లో ఉన్న భూమిపై అధికారులు నివేదిక ఇవ్వడం సరైనది కాదని. ఇకనైనా ప్రజాప్రతినిధులు మేలుకొని పార్టీలకతీతంగా పోరాడి తహసిల్దార్ కార్యాలయాన్ని మద్దిరాల రెవిన్యూ పరిధిలోని నిర్మించుకుందామని అందరం కలిసి పోరాడుదాం అని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. మన సమస్య మన చేతుల్లోనే ఉన్నది సమస్యను పరిష్కరించుకుందాం మండలాన్ని అభివృద్ధి చేసుకుందాం . అనే నినాదంతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి పరుశరాములు, వల్లపు అవిలయ్య, మండల బిజెపి అధ్యక్షులు వల్లపు అశోక్, నితిన్, యాకయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# పరకాల బరిలో నేనే సుష్మిత పటేల్

## రేవూరితో రాజీనామా చేయించి ఎన్నికకు రావాలి.. '
## అచ్చ కాంగ్రెస్‌పచ్చ కాంగ్రెస్‌పై ఘాటు వ్యాఖ్యలు





గీసుకొండ, ఆగస్టు 19 హైదరాబాద్ ఎస్టేట్: పరకాల కాంగ్రెస్ రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. వచ్చే ఎన్నికల్లో పరకాల నుంచి తానే పోటీ చేస్తానని కొండా సురేఖ కుమార్తె కొండా సుష్మిత పటేల్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ టికెట్ ఇవ్వకపోయినా స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతానని ప్రకటించారు. ప్రస్తుత ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డితో రాజీనామా చేయించి ఇప్పుడే ఎన్నికలకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు. రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రచారం చేసినా పరకాలలో గెలిచేది తానేనని ధీమా వ్యక్తం చేశారు. గీసుకొండ మండలంలోని ఎస్‌ఎస్ గార్డెన్‌లో బుధవారం నిర్వహించిన మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకల్లో సుష్మిత మాట్లాడారు. పరకాల నుంచి రేవూరి ప్రకాశ్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో టికెట్ ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల ప్రకటించడంపై ఆమె తీవ్రంగా స్పందించారు. రెండేళ్ల తర్వాత జరిగే ఎన్నికలకు ఇప్పుడే అభ్యర్థిని ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించారు. రేవూరితో రాజీనామా చేయించి ఉప ఎన్నిక నిర్వహిస్తే తన బలమేమిటో నిరూపించుకుంటానని అన్నారు.

'అచ్చ కాంగ్రెస్‌పచ్చ కాంగ్రెస్'

కాంగ్రెస్‌లో ప్రస్తుతం 'అచ్చ కాంగ్రెస్‌పచ్చ కాంగ్రెస్' మధ్య పోటీ నడుస్తోందని సుష్మిత వ్యాఖ్యానించారు. పార్టీని మొదటి నుంచి నమ్ముకున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యం లభిస్తోందంటూ 'పచ్చ కాంగ్రెస్' పదప్రయోగం చేశారు. బీసీ మంత్రులు, ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్లు దొరకడం లేదని విమర్శించారు. రేవంత్‌రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో తమ కుటుంబం ఆయనకు మద్దతుగా నిలిచిందని సుష్మిత పేర్కొన్నారు. తన తండ్రి కొండా మురళికి ఎమ్మెల్సీ పదవి ఇస్తానని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని, ఆ హామీ నెరవేరలేదని ఆరోపించారు. దీనిపై మైసమ్మపై ప్రమాణం చేసి హామీ ఇవ్వలేదని చెప్పగలరా అని సీఎంను ప్రశ్నించారు. పరకాలలో రేవూరి ప్రకాశ్‌రెడ్డి గెలుపులో కొండా మురళి కీలకంగా వ్యవహరించారని సుష్మిత పేర్కొన్నారు. ఇప్పుడు అదే కుటుంబాన్ని రాజకీయంగా పక్కన పెట్టే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. పరకాల ప్రజలతో తమ కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని ఎవరూ చెరపలేరని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలపైనా ఆమె విమర్శలు చేశారు. ప్రభుత్వంలో నిర్ణయాధికారం ఎవరికి ఉందో అర్థం కాని పరిస్థితి ఉందంటూ వ్యాఖ్యానించారు. బీసీ నాయకుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ప్రశ్నించారు. సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి పనితీరుపైనా ప్రశ్నలు సంధించారు. తన వ్యాఖ్యలకు కాంగ్రెస్ నేతలు కౌంటర్ ఇస్తే మరిన్ని అంశాలను ఆధారాలతో బయటపెడతానని సుష్మిత హెచ్చరించారు. సీఎం కుటుంబానికి సంబంధించిన షెల్ కంపెనీ, భూముల కేటాయింపులపై ఆమె ఆరోపణలు చేశారు. ఆయా ఆరోపణలకు ఆధారాలు వెల్లడిస్తానని పేర్కొన్నారు. పరకాల నుంచి పోటీ విషయంలో వెనక్కి తగ్గేది లేదని సుష్మిత స్పష్టం చేశారు. కాంగ్రెస్ టికెట్ ఇవ్వకపోయినా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానన్న ఆమె ప్రకటనతో పరకాల కాంగ్రెస్‌లో అంతర్గత పోరు మరింత బహిర్గతమైనట్లయింది. సుష్మిత వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకత్వం, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి స్పందనపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

# జీవో నెం. 97ను వెంటనే రద్దు చేయాలి

## - పాలిటెక్నిక్ విద్యార్థులకు న్యాయం చేయాలి ఏబీవీపీ డిమాండ్




( హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి ఆగస్టు 19:) జీవో నెం. 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) మహేశ్వరం నగర కార్యదర్శి రాజేష్ ఆధ్వర్యంలో సుమారు 400 మంది పాలిటెక్నిక్ విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. పాలిటెక్నిక్ కళాశాల నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ రగుడబ్బ వరకు కొనసాగింది.పాలిటెక్నిక్ విద్యార్థులకు న్యాయం జరగాలనే ప్రధాన డిమాండ్‌తో ఈ భారీ ర్యాలీ నిర్వహించాం. విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపే జీవో నెం. 97ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి.విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించాలి. పాలిటెక్నిక్ విద్యార్థులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి.విద్యార్థుల సమస్య పరిష్కారం అయ్యే వరకు ఏబీవీపీ ప్రజాస్వామ్య పద్ధతిలో మరిన్ని ఉద్యమ కార్యక్రమాలు చేపడుతుంది. విద్యార్థుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతుంది.ఈ క్రమంలో విద్యార్థులు నాయకులు అభిలాష్, చింటూ,ప్రాంతి,సాయికార్తిక్,రోహిత్, ఉదయ్, ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# మంత్రి సురేఖ జన్మదిన వేడుకలు ఘనంగా

## గీసుకొండలో వేడుకలు.. మహిళలకు చీరల పంపిణీ, అన్నదానం



గీసుకొండ, ఆగస్టు 19 హైదరాబాద్ ఎస్టేట్: మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలు గీసుకొండ మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. గీసుకొండ గ్రామ సర్పంచ్ వీరగోని రాజకుమార్ ఆధ్వర్యంలో, అల్లం స్వప్న బాలకిషోర్‌రెడ్డి సహకారంతో నిర్వహించిన వేడుకలకు సుష్మిత పటేల్ ప్రత్యేక ఆహ్వానితురాలిగా హాజరయ్యారు. కార్యక్రమ ఏర్పాట్లను రాజకుమార్ దగ్గరుండి పర్యవేక్షించి, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులతో సమన్వయం చేశారు. ఈ సందర్భంగా సుష్మిత పటేల్ మాట్లాడుతూ.. కొండా సురేఖ ప్రజా జీవితంలో అంచెలంచెలుగా ఎదిగి మహిళా నాయకురాలిగా ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. ప్రజలతో మమేకమై పనిచేస్తూ తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని పేర్కొన్నారు. మంత్రి సురేఖకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వీరగోని రాజకుమార్ మాట్లాడుతూ.. మంత్రి సురేఖ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించేందుకు నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సహకారంతో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మహిళలు, పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. మంత్రి సురేఖ సంపూర్ణ ఆయురారోగ్యాలతో మరింత కాలం ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. అల్లం స్వప్న మాట్లాడుతూ.. మంత్రి సురేఖ జన్మదిన వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. మంత్రి సురేఖకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదినాన్ని పురస్కరించుకుని కార్యక్రమానికి హాజరైన మహిళలకు ఉచితంగా చీరలను పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన మహిళలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కార్యక్రమ ప్రాంగణం సందడిగా మారింది. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీపీలు, మాజీ ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు, మాజీ సొసైటీ చైర్మన్లు, గ్రంథాలయ చైర్మన్ మీసాల ప్రకాశ్, నవీన్‌రాజ్, జిల్లా నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంగారం తండాలో ఘనంగా ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

## - ఎంపీడీవో శారదమ్మ

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి:ఎంపీడీవో శారదమ్మ



( హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి ఆగస్టు19:) మహేశ్వరం:గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని గంగారం తండాలో మునావత్ హోని,శంకర్ దంపతుల కుటుంబానికి నిర్మించిన నూతన గృహానికి బుధవారం గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో శారదమ్మ,ఎంపీడీవో రవీందర్ రెడ్డి,హౌసింగ్ అధికారి వెంకటేశ్వర్లు హాజరై రిబ్బన్ కట్ చేసి నూతన గృహాన్ని ప్రారంభించారు.అనంతరం గంగారం తండాలో పెండింగ్‌లో ఉన్న పలు గృహ నిర్మాణాలను అధికారులు పరిశీలించారు.అర్హులైన లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని ఎంపీడీవో శారదమ్మ సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అర్హులైన పేద కుటుంబాలకు గృహ నిర్మాణానికి ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.గంగారం గ్రామపంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్నాయని అధికారులు తెలిపారు.గ్రామ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్,ఉపసర్పంచ్ మహేందర్,గ్రామ కార్యదర్శి మహేష్,వార్డు సభ్యులు ఎం.మోహన్,దేవా,ధర్మ,జ్యోతి,గోపి,రజిత, రాజు,ఎం.రవి,మనవత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రయ్య ప్రథమ వర్ధంతికి ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి

## చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్సీ



గీసుగొండ, ఆగస్టు 19 హైదరాబాద్ ఎస్టేట్: మార్త రమేష్, సత్యనారాయణ, రవికృష్ణల తండ్రి మార్త భద్రయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి హాజరై భద్రయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు, మిత్రులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



# కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయాలి

## నిరుద్యోగ యువత పెద్దసంఖ్యలో తరలిరావాలి

## డీవైఎఫ్ఐ




హనుమకొండ, ఆగస్టు 19 హైదరాబాద్ ఎస్టేట్: దేశవ్యాప్తంగా, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే భర్తీ చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సముద్రాల అనిల్ డిమాండ్ చేశారు. ఈ నెల 20న ఉదయం 11 గంటలకు హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నాను నిరుద్యోగ యువత పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతను ధర్నాకు ఆహ్వానిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడంతోపాటు నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కురుకు రంజిత్, ఉపాధ్యక్షుడు చిలుక జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ ఘాట్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

హైదరాబాద్ ఎస్టేట్
మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మునిసిపాలిటీ 5వ వార్డు అమరవాదిలో రూ.5 లక్షల జనరల్ ఫండ్‌తో నిర్మించనున్న బతుకమ్మ ఘాట్ నిర్మాణ పనులకు రాష్ట్ర మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాజీవ్ చౌక్ నుంచి అమరవాది వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న బైక్ ర్యాలీ ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో క్యాతనపల్లి మునిసిపాలిటీలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, తాను ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం క్యాతనపల్లి మునిసిపాలిటీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి సుమారు రూ.100 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. ప్రజలకు అవసరమైన రహదారులు, డ్రైనేజీలు, తాగునీరు, మౌలిక వసతులు తదితర సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ క్యాతనపల్లిని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, మహిళలు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించుకునేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో బతుకమ్మ ఘాట్ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. క్యాతనపల్లి అభివృద్ధి ఒక్క ప్రభుత్వంతోనే సాధ్యం కాదు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు, అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి కోసం కలిసికట్టుగా ముందుకు రావాలి. రాజకీయాలకు అతీతంగా పట్టణ అభివృద్ధికి అందరూ సహకరించాలి. క్యాతనపల్లిని మరింత అభివృద్ధి చేసి ఆదర్శ మునిసిపాలిటీగా తీర్చిదిద్దేందుకు మనమంతా కలిసి పనిచేద్దాం అని మంత్రి పిలుపునిచ్చారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని, క్యాతనపల్లి అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ



పట్టణ అధ్యక్షులు వొడ్నాల శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు పల్లె రాజు కౌన్సిలర్లు దాముక శిరీష-రమేష్, భీమ మల్లేష్, కూతురు ప్రభాకర్, మాజీ చైర్మన్ జంగం కళ , వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పనాస రాజు, జిల్లా అధికార ప్రతినిధి అబ్దుల్ అజీజ్, కార్యదర్శి గోపతి బానేష్, పట్టణ ఉపాధ్యక్షులు కాసర్ల ప్రకాష్, ప్రధాన కార్యదర్శులు ఏల్పుల సత్యనారాయణ కార్యదర్శి రాపాక రాజు నాయకులు వనం యాదగిరి, రాపాక పోషం, మస్కం సంపత్, రొడ్డ రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# శక్తి పథకం రద్దు చేయాలి

## ధర్నాకు మద్దతు కోరిన పాలిటెక్నిక్ విద్యార్థులు..

## సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్న వినయ్‌భాస్కర్



న్యూ శాయంపేట, ఆగష్టు 19 హైదరాబాద్ ఎస్టేట్: శక్తి పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పాలిటెక్నిక్ విద్యార్థులు చేపట్టనున్న ధర్నాకు మద్దతు ఇవ్వాలని కోరుతూ విద్యార్థుల బృందం మాజీ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్‌ను ఆయన నివాసంలో కలిసింది. తమ సమస్యలను వివరించి, విద్యార్థుల ఆందోళనకు సంఘీభావం ప్రకటించాలని విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. శక్తి పథకంపై ప్రభుత్వం పునరాలోచించి తమ సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల విద్యా, వృత్తి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తమ డిమాండ్ల సాధన కోసం చేపట్టనున్న ధర్నాకు మద్దతు ప్రకటించాలని వినయ్‌భాస్కర్‌ను కోరారు. విద్యార్థుల విజ్ఞప్తిపై వినయ్‌భాస్కర్ సానుకూలంగా స్పందించారు. వారు లేవనెత్తిన సమస్యలను ప్రభుత్వం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు చేపడుతున్న ఆందోళన, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. శక్తి పథకాన్ని వెంటనే రద్దు చేయాలని, విద్యార్థుల సమస్యలకు ప్రభుత్వం పరిష్కారం చూపాలని పాలిటెక్నిక్ విద్యార్థులు డిమాండ్ చేశారు.

# పాలిటెక్నిక్ విద్యార్థుల భారీ ర్యాలీ

## పాలసీ వెనక్కి తీసుకోవాలి.. కళాశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

పరకాల, ఆగస్టు 19 హైదరాబాద్ ఎస్టేట్: ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ విద్యార్థులు బుధవారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పరకాల పాలిటెక్నిక్ కళాశాల నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు సుమారు 250 మంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి బొచ్చు ఈశ్వర్, పరకాల పట్టణ అధ్యక్షుడు బొజ్జ హేమంత్ మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. శక్తి పాలసీని వెనక్కి తీసుకోవాలని, ఎస్‌బీటీఈటీ బోర్డును మరింత అభివృద్ధి చేయాలని కోరారు. పాలిటెక్నిక్ కళాశాలల్లో హాస్టళ్లు, ప్రయోగశాలలు, భవనాల నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించి మౌలిక వసతులను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ అధ్యాపకులు, సిబ్బంది సర్వీసు నిబంధనలకు రక్షణ కల్పించాలని కోరారు. పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేసే ఉద్దేశం లేదని ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కోకిల సాయి తేజ, పట్టణ కార్యదర్శి ఎండీ



అఫ్రోజ్, ఎస్ఎఫ్ఐ నాయకులు విక్కీ, ప్రశాంత్, రాహుల్, నాగరాజు, అభినవ్, బన్నీతోపాటు పాలిటెక్నిక్ విద్యార్థులు పాల్గొన్నారు.

# అమ్మ పేరుతో మొక్క.. విద్యార్థుల ప్రతిజ్ఞ

## ధర్మారం జెడ్పీ ఉన్నత పాఠశాలలో 'ఏక్ పేడ్ మాకే నామ్' కార్యక్రమం




గీసుగొండ, ఆగష్టు 19 హైదరాబాద్ ఎస్టేట్: పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడంతో పాటు మొక్కల సంరక్షణపై బాధ్యతను పెంచే లక్ష్యంతో ధర్మారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'ఏక్ పేడ్ మాకే నామ్' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎన్‌సీసీ క్యాడెట్లు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తన తల్లి పేరుతో ఇంటి వద్ద ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించి పెంచినప్పుడే కార్యక్రమం లక్ష్యం నెరవేరుతుందని పేర్కొన్నారు. గీసుకొండ మండల విద్యాశాఖాధికారి రవీందర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు భాగస్వాములు కావాలని సూచించారు. భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా వీలైనన్ని మొక్కలు నాటి, వాటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. విద్యార్థులు తమ ఇళ్ల వద్ద నాటుకునేందుకు మొక్కలను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై. సాంబయ్య, ఎన్‌సీసీ పీఐ సిబ్బంది హవల్దార్ మురళీకృష్ణ, ఎన్‌సీసీ శిక్షకులు రాజు, నజీరుద్దీన్ పాల్గొన్నారు.

# రాజయ్య కుటుంబానికి ఉపాధ్యాయుల అండ

## - రూ.60 వేల ఆర్థిక సాయం..

## - సేవా ప్రయోజనాల్లోనూ సహకరిస్తామని భరోసా



గీసుగొండ, ఆగస్టు 19 హైదరాబాద్ ఎస్టేట్: అనారోగ్యంతో మృతి చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు తాళ్లపల్లి రాజయ్య కుటుంబానికి సహచర వ్యాయామ ఉపాధ్యాయులు అండగా నిలిచారు. రాజయ్య దశదినకర్మ సందర్భంగా బుధవారం శాయంపేటలో కుటుంబ సభ్యులను పరామర్శించి, సహచర ఉపాధ్యాయుల సహకారంతో సేకరించిన రూ.60 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. శాయంపేటకు చెందిన రాజయ్య ప్రస్తుతం సంగెమ్ మండలం కాట్రపల్లిలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ నెల 10న అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం బాధ్యులు, ఉపాధ్యాయులు పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, మనోధైర్యం కల్పించారు. రాజయ్యకు సంబంధించిన సర్వీసు, ఆర్థిక ప్రయోజనాలు, ఇతర అంశాల్లో కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని సంఘం బాధ్యులు తెలిపారు. కుటుంబం ఒంటరిగా లేదని, భవిష్యత్తులోనూ అవసరమైన సహకారం అందించేందుకు సంఘం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు మన్యం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి జలగం రఘువీర్, కోశాధికారి పవన్‌కళ్యాణ్ వెంకటేశం, మాజీ క్రీడా కార్యదర్శి సారంగపాణితోపాటు వ్యాయామ ఉపాధ్యాయులు జే.బాబు, కే.స్వామి, రవీందర్, శ్రీధర్, పి.సుధాకర్, రాందాస్, శంకర్, రాంబాబు, ఎండీ పాషా, పి.సమ్మయ్య, రతన్‌సింగ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# టీ-సేవ ఆన్‌లైన్ స్కిల్ కేంద్రాల ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం




హైదరాబాద్, ఆగస్టు 19: తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా టీ-సేవ ఆన్‌లైన్ స్కిల్ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు టీ-సేవ ఆన్‌లైన్ స్కిల్ కేంద్రం డైరెక్టర్ వెంకట్ రెడ్డి తెలిపారు.పంచాయతీ, మండల, మున్సిపాలిటీ, జిల్లా, నగర స్థాయిల్లో ఈ కేంద్రాలను ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ కేంద్రాల ద్వారా కొత్త పాన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవడం, పాన్ కార్డు వివరాల్లో సవరణలు, బస్సు, రైలు, విమాన టికెట్ల బుకింగ్, బ్యాంకు నగదు బదిలీలు, ఆధార్ ఆధారిత చెల్లింపు సేవలు, మైక్రో ఏటీఎం సేవలు, నగదు డిపాజిట్లు, హెల్త్, బైక్, కార్ ఇన్సూరెన్స్ సేవలు, వివిధ బిల్లుల చెల్లింపులు వంటి ఆన్‌లైన్ సేవలను ప్రజలకు అందించవచ్చని పేర్కొన్నారు.అలాగే 100కు పైగా కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఆమోదించిన స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సుల్లో ఆన్‌లైన్ శిక్షణకు నమోదు, 100కు పైగా కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఆమోదించిన స్కిల్ టెస్ట్ సర్టిఫికేషన్లకు నమోదు, ప్రభుత్వ ఉద్యోగ పరీక్షలకు సంబంధించిన మాక్ టెస్టులకు నమోదు వంటి సేవలను కూడా అందించవచ్చని తెలిపారు.ప్రజలకు వివిధ ఆన్‌లైన్ సేవలను అందించడం ద్వారా కేంద్ర నిర్వాహకులు స్వయం ఉపాధి పొందే అవకాశం ఉంటుందని వెంకట్ రెడ్డి వివరించారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు www.tse-vaonline.com వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.
ఫోన్: 8179955744
వెంకట్ రెడ్డి డైరెక్టర్, టీ-సేవ ఆన్‌లైన్ స్కిల్ కేంద్రం, హైదరాబాద్

# పారదర్శక ఓటరు జాబితా లక్ష్యం

## ఎస్ఐఆర్ లోపాల సవరణకు ఇంటింటి పరిశీలన.. బీఎల్ఏలకు దిశానిర్దేశం






పరకాల, ఆగస్టు 19 హైదరాబాద్ ఎస్టేట్: పారదర్శకంగా, ఖచ్చితత్వంతో కూడిన ఓటరు జాబితా రూపొందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో గుర్తించిన లోపాలను సరిచేసి అర్హులైన ప్రతి ఓటరుకు జాబితాలో చోటు కల్పించేలా క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని అన్నారు. పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముసాయిదా ఓటరు జాబితా ఇంటింటి వెరిఫికేషన్‌పై బీఎల్ఏలు, క్లస్టర్ ఇన్‌చార్జిలకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, పార్లమెంట్ అబ్జర్వర్, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, నాజర్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ అయూబ్ హాజరయ్యారు. అనంతరం ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ బీఎల్ఏలు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల సమిష్టి కృషి, అధికారుల సహకారంతో ఎస్ఐఆర్ ప్రక్రియను 100 శాతం పూర్తి చేసి రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిచామని తెలిపారు. నెల రోజులుగా పార్టీ ఆదేశాలను క్షేత్రస్థాయిలో అమలు చేసిన కాంగ్రెస్ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇక ముసాయిదా ఓటరు జాబితాలో గుర్తించిన లోపాలను సరిచేయడంపై దృష్టి పెట్టాలని సూచించారు. డిజిటలైజేషన్ పూర్తయినప్పటికీ మ్యాపింగ్ కాని ఓట్లు ఉన్నట్లు తెలిపారు.

ఇంటింటి పరిశీలనలో ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, పేర్లు, ఇతర వివరాల్లో తప్పులు ఉంటే సరిచేయాలని, అర్హులైన ఓటర్లు జాబితాలో లేకుంటే వారి వివరాలను నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటరు జాబితా పునాది వంటిదని పేర్కొంటూ, జాబితా సవరణలో ఎక్కడా నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి కార్యకర్త బాధ్యతతో పనిచేయాలని అన్నారు. అధికారులతో సమన్వయంతో ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థంగా పూర్తి చేసి, పరకాల నియోజకవర్గాన్ని ఓటరు జాబితా ప్రక్రియలో రాష్ట్రానికి ఆదర్శంగా నిలపాలని ఆకాంక్షించారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
hyderabadestate.co.in



# బీఆర్ఎస్ విమర్శలకు కాంగ్రెస్ కౌంటర్

## నిలిచిన పనులు పూర్తి చేస్తున్నాం..

## పరకాల అభివృద్ధికి రూ.484 కోట్లకుపైగా నిధులు: రేవూరి, కేఆర్ నాగరాజు




హనుమకొండ, ఆగస్టు 19 హైదరాబాద్ ఎస్టేట్: గత ప్రభుత్వ హయాంలో శంకుస్థాపనలకే పరిమితమైన పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. బీఆర్ఎస్ నాయకులు సెంటిమెంట్ రాజకీయాలతో ప్రజలను తప్పుదోవ పట్టించకుండా వాస్తవాలను అంగీకరించాలని సూచించారు. హనుమకొండ డీసీసీ భవన్‌లో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రూ.484 కోట్లకుపైగా అభివృద్ధి పనులకు మంజూర్లు సాధించి అమలు చేస్తున్నామని రేవూరి తెలిపారు. పరకాల పట్టణానికి శాశ్వత మంచినీటి సౌకర్యం కల్పించే పనులు ప్రారంభించామని, నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసి ప్రారంభించామని చెప్పారు. రాష్ట్రంలోనే తొలిసారిగా పరకాలలో మహిళా డెయిరీ ఏర్పాటుకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. పరకాల 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి దాదాపు రూ.35 కోట్ల వ్యయం కాగా, గత ప్రభుత్వం రూ.6.19 కోట్లు మాత్రమే విడుదల చేయడంతో పనులు సుమారు 16 నెలలు నిలిచిపోయాయని రేవూరి పేర్కొన్నారు. అనంతరం ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చొరవ, సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో మిగిలిన నిధులు విడుదల చేయించి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. గత ప్రభుత్వం శంకుస్థాపన చేసి వదిలేసిన పనులను పూర్తి చేయడం నేరమా అని ప్రశ్నించారు. ప్రొఫెసర్ జయశంకర్ స్వగ్రామమైన అక్కంపేటను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు రూ.10 కోట్ల నిధులు మంజూరు చేసిందని చెప్పారు. అధికారంలో ఉన్నప్పుడు జయశంకర్‌ను పట్టించుకోని బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు ఆయన పేరుతో రాజకీయాలు చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ప్రజల విశ్వాసం కోల్పోయిన మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, దాస్యం వినయ్‌భాస్కర్ తప్పుడు ఆరోపణలు మానుకోవాలని రేవూరి అన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో ప్రజా ప్రయోజనాల కంటే సొంత ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇచ్చారని ఆరోపించారు. చల్లా ధర్మారెడ్డికి సంబంధించిన భూములు, సీఎంఆర్ఎఫ్ నిధులపై పలు ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలు రేవూరి చేసినవేనని స్పష్టంగా పేర్కొంటూ, సంబంధిత మాజీ ఎమ్మెల్యేల స్పందనకు కూడా అవకాశం ఉంటుంది. బీఆర్ఎస్ నేతలు ప్రతిరోజూ తప్పుడు ప్రచారంతో సెంటిమెంట్ రాజకీయాలకు పాల్పడుతున్నారని, ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని ఎమ్మెల్యేలు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. గతంలో నిలిచిన పనులకు తాము పూర్తి చేసి, కాంగ్రెస్ ప్రభుత్వంలోనే శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

## తహసిల్దార్ కార్యాలయం మద్దిరాల లోనే నిర్మించాలి



హైదరాబాద్ ఎస్టేట్ మద్దిరాల (ప్రతినిధి)
మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని మద్దిరాల గ్రామ రెవిన్యూ పరిధిలోనే నిర్మించాలని అఖిలపక్ష నాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించడం జరిగింది. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ మద్దిరాల గ్రామంలో ప్రభుత్వ భూమి ఉన్నప్పటికీ అధికారులు ప్రైవేటు వ్యక్తుల భూమిపై ఆసక్తి చూపడం ఆశ్చర్యంగా ఉందని మద్దిరాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న ప్రభుత్వ భూమిలో ప్రభుత్వ ఆఫీసులన్నీ ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ లో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరడం జరిగిందని వారన్నారు. మండల కేంద్రానికి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రైవేటు వెంచర్ లో ఉన్న భూమిపై అధికారులు నివేదిక ఇవ్వడం సరైనది కాదని. ఇకనైనా ప్రజాప్రతినిధులు మేలుకొని పార్టీలకతీతంగా పోరాడి తహసిల్దార్ కార్యాలయాన్ని మద్దిరాల రెవిన్యూ పరిధిలోని నిర్మించుకుందామని అందరం కలిసి పోరాడుదాం అని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. మన సమస్య మన చేతుల్లోనే ఉన్నది సమస్యను పరిష్కరించుకుందాం మండలాన్ని అభివృద్ధి చేసుకుందాం . అనే నినాదంతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి పరుశరాములు, వల్లపు అవిలయ్య, మండల బిజెపి అధ్యక్షులు వల్లపు అశోక్, నితిన్, యాకయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## కొండా సుస్మిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

### : ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారు..




హైద్రాబాద్ ఎస్టేట్ ప్రతినిధి భాస్కర్ హన్మకొండ
కొండా సుస్మిత పటేల్ చేసిన వ్యాఖ్యలపై వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు తీవ్రంగా స్పందించారు.బుధవారం హన్మకొండ డీసీసీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గారితో కలిసి పాల్గొన్నారు. కొండా సుస్మిత పటేల్ కనీసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కూడా కాదని, పార్టీ సభ్యత్వం కూడా లేని వ్యక్తి అని ఆయన అన్నారు. పార్టీపై, పార్టీ నాయకులపై అవగాహన లేకుండా మాట్లాడితే దానికి తాము ఏం సమాధానం చెప్పగలమని ప్రశ్నించారు. రాజకీయ అంశాలపై మాట్లాడే ముందు కనీస అవగాహన కలిగి ఉండాలని సూచించారు.వయసుకు మించి మాటలు మాట్లాడే ముందు...జిల్లాలో సీనియర్ రాజకీయ ప్రస్థానంలో ఉన్న నాయకుడిపై విమర్శలు చేయడం సరికాదన్నారు. కొండా సుస్మిత పటేల్ మాట్లాడిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి నిమ్మని శేఖర్ రావు,డివిజన్ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ద

# సుస్మిత వ్యాఖ్యలతో కాంగ్రెస్‌లో కలకలం

## గీసుకొండలో సురేఖ జన్మదిన వేడుకల వేదికగా తీవ్ర ఆరోపణలు..

## టీపీసీసీ షోకాజ్‌తో వేడెక్కిన పరకాల రాజకీయం





కార్యక్రమంలో మాట్లాడుతున్న కొండా సుస్మిత పటేల్

గీసుకొండ, ఆగష్టు 19 హైదరాబాద్ ఎస్టేట్: మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకల వేదికగా గీసుకొండలో చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలు రాష్ట్ర కాంగ్రెస్‌లో తీవ్ర చర్చకు దారితీశాయి. మంత్రి కుమార్తె కొండా సుస్మిత పటేల్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిపై చేసిన తీవ్ర వ్యాఖ్యలు రాజకీయంగా ప్రకంపనలు సృష్టించాయి. ఈ వ్యవహారాన్ని టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ తీవ్రంగా పరిగణించి, మంత్రి కొండా సురేఖకు షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు తాజా సమాచారం. మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని కోరినట్లు తెలుస్తోంది. ఆగస్టు 19న సురేఖ జన్మదినం సందర్భంగా గీసుకొండ మండలంలో జరిగిన కార్యక్రమంలో సుస్మిత పటేల్ చేసిన వ్యాఖ్యలు ఒక్కసారిగా రాష్ట్ర రాజకీయ వర్గాల దృష్టిని ఆకర్షించాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ఆమె చేసిన వ్యాఖ్యలతో పాటు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని ఉద్దేశించి చేసిన విమర్శలు స్థానిక రాజకీయాలకే పరిమితం కాకుండా రాష్ట్ర కాంగ్రెస్‌లో చర్చకు దారితీశాయి. సుస్మిత వ్యాఖ్యల్లో రేవంత్‌రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఎంపిక కావడం, కొండా కుటుంబంతో ఉన్న రాజకీయ సంబంధాలు, ఎమ్మెల్సీ హామీ తదితర అంశాలు ప్రస్తావనకు వచ్చినట్లు ఆంధ్రజ్యోతి తాజా అప్‌డేట్లలో పేర్కొంది. ముఖ్యమంత్రి ప్రతిష్ఠను దెబ్బతీసేలా సుస్మిత వ్యాఖ్యలు ఉన్నాయని టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి స్పందించినట్లు సమాచారం. పార్టీ క్రమశిక్షణ రేఖను ఎవరూ అతిక్రమించినా చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేసినట్లు తాజా కథనాలు పేర్కొన్నాయి. దీంతో వ్యవహారం మరింత తీవ్రత సంతరించుకుంది. మరోవైపు సుస్మిత వ్యాఖ్యలపై పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి స్పందించారు. కాంగ్రెస్ జాతీయ పార్టీ అని, పార్టీలో కొన్ని విధివిధానాలు ఉంటాయని పేర్కొంటూ.. తనపై చేసిన వ్యాఖ్యలను వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని చెప్పినట్లు సమాచారం. "సమయం వచ్చినప్పుడు అన్నింటికీ సమాధానం చెబుతా" అని, "ఇది ప్రారంభం మాత్రమే.. ముందు ముందు చాలా ఉంది" అని రేవూరి పేర్కొన్నట్లు ఆంధ్రజ్యోతి అప్‌డేట్ తెలిపింది. ఇదిలా ఉండగా.. సుస్మిత వ్యవహారాన్ని కాంగ్రెస్ అధిష్ఠానం కూడా సీరియస్‌గా తీసుకున్నట్లు తాజా పరిణామాలు సూచిస్తున్నాయి. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ ఈ వ్యవహారంపై ఆరా తీసి, పీసీసీ అధ్యక్షుడి నుంచి నివేదిక కోరినట్లు ఆంధ్రజ్యోతి వెల్లడించింది. అధిష్ఠానం తదుపరి నిర్ణయం ఏమిటన్న దానిపై కాంగ్రెస్ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. పరకాల నియోజకవర్గంలో కొండా కుటుంబం రాజకీయంగా క్రియాశీలంగా ఉండటం, సుస్మిత పటేల్ ఇప్పటికే పరకాల నుంచి రాజకీయంగా ముందుకు రావాలన్న తన ఉద్దేశాన్ని వెల్లడించడం, మరోవైపు రేవూరి ప్రకాశ్‌రెడ్డి ప్రస్తుత ఎమ్మెల్యేగా కొనసాగుతున్న నేపథ్యంలో తాజా వ్యాఖ్యలకు రాజకీయ ప్రాధాన్యం ఏర్పడింది. గీసుకొండలో జరిగిన జన్మదిన వేడుకల వేదికగా మొదలైన వ్యాఖ్యల వ్యవహారం.. గంటల వ్యవధిలోనే ఎమ్మెల్యే రేవూరి స్పందన, టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చర్య, ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇన్‌ఛార్జి ఆరా వరకు వెళ్లడం గమనార్హం. దీంతో గీసుకొండ వేదికగా మొదలైన సుస్మిత వ్యాఖ్యల వ్యవహారం ఇప్పుడు పరకాల రాజకీయాలను దాటి రాష్ట్ర కాంగ్రెస్ అంతర్గత రాజకీయాల్లో కీలక పరిణామంగా మారింది. మంత్రి కొండా సురేఖకు జారీ చేసిన షోకాజ్‌కు ఆమె ఇచ్చే వివరణ, దానిపై టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ తీసుకునే తదుపరి నిర్ణయం ఇప్పుడు కీలకంగా మారింది.

## ప్రైవేటు వర్సిటీల ఏర్పాటు సులభతరం....

### అసెంబ్లీలో సవరణ బిల్లు ప్రవేశపెట్టిన లోకేశ్



ఆంధ్రప్రదేశ్‌లో ప్రైవేటు విశ్వవిద్యాలయాల ఏర్పాటు ప్రక్రియను సరళతరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఈ మేరకు 'ఏపీ ప్రైవేటు విశ్వవిద్యాలయాల స్థాపన, క్రమబద్ధీకరణ సవరణ బిల్లు 2026'ను విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ బుధవారం శాసనసభలో ప్రవేశపెట్టారు. నిబంధనలను సరళతరం చేసి, ఉన్నత విద్యా రంగంలో పెట్టుబడులను ఆకర్షించడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశం. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ స్ఫూర్తిగా తీసుకొచ్చిన 'జన్ విశ్వాస్' విధానంలో భాగంగానే ఈ సవరణలు చేస్తున్నట్లు మంత్రి లోకేశ్ వివరించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను అన్ని రంగాలకు విస్తరింపజేయాలన్న ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు, ఉన్నత విద్యా రంగంలో నియంత్రణలను సులభతరం చేస్తున్నామన్నారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏపీలో వర్సిటీల సంఖ్య తక్కువగా ఉందని, ఈ సవరణల ద్వారా కొత్త సంస్థలను ప్రోత్సహించవచ్చని తెలిపారు. ఈ బిల్లులో పలు కీలక సవరణలు ప్రతిపాదించారు. ప్రధానంగా, ప్రైవేటు వర్సిటీ ఏర్పాటుకు అవసరమైన భూమిని 50 ఎకరాల నుంచి సీఆర్డీఏ, విశాఖ, విజయవాడ, తిరుపతి వంటి నగరాల్లో 10 ఎకరాలకు, ఇతర ప్రాంతాల్లో 15 ఎకరాలకు తగ్గించారు. కనీస పెట్టుబడి నిబంధనను పూర్తిగా తొలగించి, కేసును బట్టి నిపుణుల కమిటీ నిర్ణయం తీసుకునేలా మార్పు చేశారు. ఎండోమెంట్ ఫీజును రూ.5 కోట్లకు పరిమితం చేశారు. బ్రౌన్‌ఫీల్డ్ వర్సిటీగా మారాలంటే యూజీసీ నిబంధనల ప్రకారం కనీసం 3.01 సీజీపీఏ తప్పనిసరి చేశారు. ఈ బిల్లు ద్వారా రాష్ట్రంలో రెండో మహిళా విశ్వవిద్యాలయంగా 'విష్ణు మహిళా విశ్వవిద్యాలయం' ఏర్పాటుకు మార్గం సుగమమైందని మంత్రి తెలిపారు. మా ప్రభుత్వ విధానం 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అని, దరఖాస్తుల ప్రక్రియను 60 రోజుల్లో పూర్తి చేసేలా ఫాస్ట్ ట్రాక్ విధానాన్ని ఆన్‌లైన్‌లో తీసుకొస్తున్నామన్నారు.రాష్ట్రంలో ఏర్పాటు కానున్న స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ వంటి 22 పారిశ్రామిక క్లస్టర్లకు అనుగుణంగా వర్సిటీలలో పరిశోధనలను ప్రోత్సహించడమే లక్ష్యమని లోకేశ్ పేర్కొన్నారు. నాణ్యతలో రాజీ పడకుండా, పరిశ్రమలకు అనుసంధానంగా ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడమే ఈ సవరణల ముఖ్య ఉద్దేశమని మంత్రి వివరించారు.

# కల్యాణలక్ష్మిపై ప్రభుత్వం వైఖరి అనుమానాస్పదం

- హైకోర్టు నాలుగుసార్లు గడువు ఇచ్చినా కౌంటర్ ఎందుకు దాఖలు చేయలేదు?
- గోషామహల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆర్వీ మహేందర్ కుమార్



హైదరాబాద్, ఆగస్టు 19: కల్యాణలక్ష్మి పథకానికి సంబంధించి హైకోర్టు పరిధిలో విచారణ కొనసాగుతున్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరు అనేక అనుమానాలకు తావిస్తోందని గోషామహల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆర్వీ మహేందర్ కుమార్ అన్నారు. హైకోర్టు నాలుగుసార్లు గడువు ఇచ్చినా ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకపోవడానికి కారణమేంటో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. బుధవారం అబిడ్స్ లోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ...పేదింటి ఆడబిడ్డల ప్రయోజనాలకు సంబంధించిన కీలక అంశంలో ప్రభుత్వం సరైన వాదనలు ఎందుకు వినిపించలేకపోయిందో స్పష్టం చేయాలని కోరారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోందని అన్నారు.ఎన్నికల సమయంలో మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, పింఛన్లను రూ.2 వేల నుంచి రూ.4 వేలకు పెంపు, రూ.500కే గ్యాస్ సిలిండర్, కల్యాణలక్ష్మి పథకంతో పాటు తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చిందని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులు గడిచినా హామీలను సంపూర్ణంగా అమలు చేయలేకపోయిందని మండిపడ్డారు.వ్యవసాయంపై ఆధారపడిన గిరిజనులు, సాధారణ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తోందని ఆరోపించారు. రూ.2 లక్షల రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నిరంతరాయంగా అమలైన రైతుబంధు పథకాన్ని రూ.15 వేలకు పెంచుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, గతంలో అందుతున్న రూ.10 వేల రైతుబంధు సాయాన్ని కూడా సక్రమంగా అందించకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలు నిత్యం గుర్తు చేసుకుంటున్నారని మహేందర్ కుమార్ పేర్కొన్నారు. ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
20 గురువారం ఆగస్టు 2026

# రామ్ పోతినేని డెడికేషన్‌కు హాట్సాఫ్..

## ఆపకుండా 24 గంటల పాటు షూటింగ్

హీరో రామ్ పోతినేని తన డ్రీమ్ ప్రాజెక్ట్ 'రాపో23' కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ సినిమాకు దర్శకత్వం వహించడంతో పాటు హీరోగానూ నటిస్తున్న రామ్.. పుదుచ్చేరి శివార్లలో ఏకంగా 24 గంటల పాటు నిర్విరామంగా షూటింగ్‌లో పాల్గొన్నట్లు సినీ వర్గాల సమాచారం. నటుడిగా తన పాత్రను పూర్తి చేయడంతో పాటు దర్శకుడిగా సినిమా చిత్రీకరణను పర్యవేక్షిస్తూ రామ్ బిజీగా ఉన్నారు. ఈ విషయంలో ఆయన చూపిస్తున్న అంకితభావంపై చిత్ర బృందం ప్రశంసలు కురిపిస్తోంది.

'రాపో23' కోసం పుదుచ్చేరిలో భారీ స్థాయిలో ప్రత్యేక సెట్‌ను ఏర్పాటు చేశారు. దాదాపు తొమ్మిది రోజుల పాటు అక్కడ షూటింగ్ కొనసాగింది. ఈ షెడ్యూల్‌లో కీలక సన్నివేశాలను తెరకెక్కిస్తున్న సమయంలో అనూహ్యంగా వర్షాలు రావడంతో చిత్రీకరణకు అంతరాయం ఏర్పడింది. దీంతో షూటింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేసి చిత్ర బృందం హైదరాబాద్‌కు తిరిగి వచ్చింది. మిగిలిన సన్నివేశాలను పూర్తి చేసేందుకు త్వరలోనే మరోసారి పుదుచ్చేరికి వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఈ షెడ్యూల్‌లో ప్రముఖ కొరియోగ్రాఫర్ బృందా నేతృత్వంలో ఓ ప్రత్యేక పాటను తెరకెక్కించేందుకు చిత్ర బృందం సిద్ధమవుతోంది. అలాగే 'కేజీఎఫ్: చాప్టర్ 1', 'కాంతారా' వంటి చిత్రాలకు పనిచేసిన స్టంట్ కొరియోగ్రాఫర్ విక్రమ్ మోర్ రూపొందిస్తున్న పలు హై-వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలను కూడా చిత్రీకరించనున్నారు. దీంతో పుదుచ్చేరి షెడ్యూల్ సినిమాకు కీలకంగా మారనుంది. రామ్ పోతినేని స్వయంగా రూపొందిస్తున్న ఈ చిత్రాన్ని 'రాపో సినిమాటిక్స్' బ్యానర్‌పై కృష్ణ పోతినేని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. 'రాపో23'ను సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిస్తున్నారు. నయా-నోయర్ నేపథ్యంలో సాగే ఈ సినిమాలో రామ్ 'వీర' అనే పాత్రలో కనిపించనున్నారు. నేషనల్ అవార్డు గ్రహీత



తిరునావుక్కరసు సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. ఏఎస్ ప్రకాశ్ ప్రొడక్షన్ డిజైన్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

# 'ఇరుముడి'కి సెన్సార్ పూర్తి..

## అనుకున్న తేదీకే రవితేజ సినిమా




మాస్ మహారాజా రవితేజ కథానాయకుడిగా, శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన 'ఇరుముడి' సినిమా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. ఈ చిత్రానికి సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) 'యు/ఏ' సర్టిఫికేట్ జారీ చేసినట్లు చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ అధికారికంగా ప్రకటించింది. దీంతో సినిమా విడుదలకు అన్ని అడ్డంకులు తొలగిపోయినట్లయింది. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ మంగళవారం సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. ""ఇరుముడి' చిత్రానికి యు/ఏ సర్టిఫికేట్ వచ్చింది. ఈ ఎమోషనల్ ఫ్యామిలీ థ్రిల్లర్ కోసం టిక్కెట్లు బుక్ చేసుకోవడానికి సిద్ధంగా ఉండండి. ఆగస్ట్ 21న సినిమా థియేటర్లలో విడుదల" అని పోస్ట్ చేసింది. ఈ ప్రకటనతో సినిమా విడుదల తేదీపై గత కొన్ని రోజులుగా వస్తున్న వదంతులకు చిత్రబృందం తెరదించింది. ముందుగా ప్రకటించినట్లే ఆగస్ట్ 21న సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నట్లు స్పష్టం చేసింది. ఈ సినిమాలో రవితేజ సరసన ప్రియా భవాని శంకర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇది రవితేజకు 77వ చిత్రం కావడం విశేషం. అయ్యప్ప భక్తులు పవిత్రంగా భావించే 'ఇరుముడి' అనే టైటిల్‌తో ఈ సినిమాపై అంచనాలు పెరిగాయి. కూతురితో ఎంతో ప్రేమగా ఉండే తండ్రి పాత్రలో రవితేజ కనిపించనున్నారు. కొన్ని అనుకోని సంఘటనల వల్ల ఆయన జీవితం ఎలాంటి మలుపులు తిరిగింది, మద్యానికి బానిసైన వ్యక్తి తన కూతురి కోసం అయ్యప్ప మాల ధరించి ఎలా మారాడనేది కథాంశంగా తెలుస్తోంది. గతంలో విడుదలైన గ్లింప్స్ వీడియో సినిమాపై ఆసక్తిని పెంచింది.

# సెలబ్రిటీల వ్యక్తిగత జీవితాలపై దాడి!

టాలీవుడ్ - మాలీవుడ్ ప్రేక్షకులను అభినయంతో అలరిస్తున్న నటి అనుపమ పరమేశ్వరన్ ఇటీవల ఓ సినిమా ప్రమోషన్ల సమయంలో తీవ్రమైన మానసిక వేదనను అనుభవించినట్లు వెల్లడించిన సంగతి తెలిసిందే. టాలీవుడ్ - మాలీవుడ్ ప్రేక్షకులను అభినయంతో అలరిస్తున్న నటి అనుపమ పరమేశ్వరన్ ఇటీవల ఓ సినిమా ప్రమోషన్ల సమయంలో తీవ్రమైన మానసిక వేదనను అనుభవించినట్లు వెల్లడించిన సంగతి తెలిసిందే. ప్రచార కార్యక్రమాల్లో భాగంగా మీడియా ముందు ఒక్కసారిగా కన్నీరు పెట్టుకోవడం అప్పట్లో అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. అయితే కొందరు దీనిని సినిమా పబ్లిసిటీ కోసం చేసిన స్టంట్ అని తప్పుగా భావించారు. తాను వేదికపై ఏడ్చింది ఎలాంటి ప్రచారం కోసం కాదని నిజమైన మానసిక క్షోభ వల్లే ఆ పరిస్థితి తలెత్తిందని అనుపమ తాజాగా స్పష్టం చేశారు. మాజీ ప్రియుడు తనను ఉద్దేశపూర్వకంగా స్లట్-షేమింగ్ చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. కెరీర్‌లో ముందుకు వెళ్తున్న సమయంలో కొందరి నుండి ఇలాంటి వేధింపులు ఎదురుకావడం తనను మానసికంగా కుంగదీసిందన్నారు. ఒక మహిళా నటిగా సమాజంలో ఇలాంటి నిరాధారమైన ఆరోపణలను ఎదుర్కొనేటప్పుడు కలిగే మానసిక వేదన మాటల్లో వర్ణించలేనిదని పేర్కొన్నారు. సినిమా ఇండస్ట్రీలో రాణిస్తున్న మహిళలపై ఇలాంటి మానసిక దాడులు చేయడం సులభమని కానీ వాటి వెనుక ఉండే బాధ చాలా తీవ్రంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. తనపై జరిగిన దుష్ప్రచారం కేవలం వ్యక్తిగత విషయాలకే పరిమితం కాకుండా తన ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా సాగిందని వాపోయారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా ధైర్యంగా నిలబడి వాస్తవాలను బయట పెట్టాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. ప్రమోషన్ల



సమయంలో జరిగిన సంఘటన తనను ఎంతగానో కలచివేసిందని తెలిపారు. ఇలాంటి దుర్వినియోగాలు - వేధింపులు తన ఒక్కరికే కాకుండా ఇండస్ట్రీలో ఉన్న ఎంతోమంది మహిళా నటులు ఎదుర్కొంటున్న సమస్య అని అనుపమ పేర్కొన్నారు. నటీమణుల గ్లామర్ ఇమేజ్‌ను అడ్డం పెట్టుకుని కొందరు వ్యక్తిగత జీవితాలను టార్గెట్ చేయడం దారుణమని మండిపడ్డారు.

సమాజంలో మహిళల పట్ల ఉండే ఇలాంటి చిన్నచూపు మారాల్సిన అవసరం ఎంతైనా ఉందని బలంగా నొక్కిచెప్పారు. ఎలాంటి కష్టాలు ఎదురైనా? ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా ముందుకు సాగుతానని అనుసమ స్పష్టం చేశారు. ఈ సంఘటన తర్వాతే తాను నార్సిసిస్టిక్ దుర్వినియోగం -మానసిక వేధింపుల గురించి బహిరంగంగా మాట్లాడాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. మనల్ని అణచివేయాలని చూసే వారిపై భయపడి వెనకడుగు వేయకుండా, ధైర్యంగా ఎదురు నిలవడమే సరైన సమాధానమని అనుపమ నిరూపించారు. ప్రస్తుతం ఈ విషయాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అభిమానులు -తోటి నటీనటులు ఆమెకు పూర్తి మద్దతును ప్రకటిస్తున్నారు.

# నిధి అగర్వాల్ కొత్త సినిమా..

## ఈసారి ఏకంగా మైథలాజికల్ థ్రిల్లర్!



హీరోయిన్ నిధి అగర్వాల్ కొత్త సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసారి ఆమె ఓ విభిన్న కథతో అలరించనున్నట్లు తెలుస్తోంది. నిధి తదుపరి చిత్రం మైథలాజికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కనుందని సినీ వర్గాల సమాచారం. హీరోయిన్ ప్రధానంగా సాగే ఈ కథలో ఆమె ఇప్పటివరకు చేయని పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. వరాహ ఫిల్మ్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ సినిమా ఆ సంస్థకు తొలి ప్రొడక్షన్. సునీత్ పడోల్కర్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. 'తంత్ర' ఫేమ్ శ్రీనివాస్ గోపిశెట్టి దర్శకత్వం వహిస్తున్నాడు. నిధి పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమాను పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభించారు. అదే రోజు చిత్రీకరణ కూడా మొదలైంది. సినిమా ప్రారంభోత్సవంలో పి. అశోక్, పి. రేణుక తొలి షాట్‌కు కెమెరా స్విచాన్ చేశారు. నిధి అగర్వాల్ చిత్రబృందంతో కలిసి కార్యక్రమంలో పాల్గొంది. ప్రభాస్ నటించిన 'ది రాజా సాబ్', పవన్ కల్యాణ్ నటించిన 'హరి హర వీర మల్లు' చిత్రాల్లో నిధి నటనకు మంచి స్పందన వచ్చింది. ఇప్పుడు మరో ఆసక్తికరమైన కథతో ఆమె ప్రేక్షకుల ముందుకు వస్తోంది. సినిమా ప్రారంభం సందర్భంగా మేకర్స్ నిధి ఫస్ట్‌లుక్‌ను కూడా విడుదల చేశారు. అందులో ఆమె ఒక చేతిలో దీపం పట్టుకుని.. మరో చేతితో దానికి రక్షణగా నిలిచినట్లు కనిపిస్తోంది. వెనుక భాగంలో అనేక చేతులతో ఉన్న దేవత ఆకారం కనిపిస్తోంది. ఈ పోస్టర్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. దర్శకుడు శ్రీనివాస్ గోపిశెట్టి హీరోయిన్ చుట్టూ తిరిగేలా బలమైన కథను సిద్ధం చేసినట్లు సమాచారం. త్వరలోనే సినిమా టైటిల్‌ను ప్రకటించనున్నట్లు తెలుస్తోంది.








